కొంగొత్త అందాలతో..

- కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ బడులు
- మొదటి విడతలో 12 ఎంపిక
- రెండు మోడల్ పాఠశాలల్లో పనులు పూర్తి

పెద్దవంగర: పెచ్చులు ఊడిన తరగతి గదులు, పాకురు పట్టిన గోడలు మరమ్మతులకు నోచుకోని నల్లాలు, సరఫరా లేని విద్యుత్ ఆయా సర్కారు బడుల్లోని శిథిలావస్థకు చేరిన పాఠశాలలు ఈ విధంగా వెక్కిరిస్తుంటాయి. కాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన మన ఊరు–మన బడి కార్యక్రమంతో తరగతి గదిని చూస్తేనే విద్యార్థులకు పాఠశాలకు వెళ్లాలనిపించేలా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారు.

మండలంలో జెడ్పీ, ప్రాథమికోన్నత, పాథమిక పాఠశాలలుగా మొత్తం కలిపి 32 ఉండగా అందులో మొదటి విడతలో 12పాఠశాలలను గుర్తించారు. చిట్యాలలో ప్రాథమిక పాఠశాల, గంట్లకుంటలో ప్రాథమికోన్నత పాఠశాలను కలిపి రెండు మోడల్ స్కూళ్లగా ఎంపిక చేసి అన్నిహంగులతో పనులు పూర్తి చేశారు.


రంగులతో కళకళలాడుతున్న పాఠశాల


తాగునీటి కోసం ఏర్పాటు చేసిన నల్లా సౌకర్యం

మెరుగైన వసతులు..

పాఠశాలలో మంచి వాతావరణం కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు–మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మండలంలోని 12 పాఠశాలలకు రూ.2.15 కోట్ల నిధులు మంజూరు కావడంతో పాఠశాలలను కార్పొరేటుకు దీటుగా అన్నిరకాల సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నారు. తాగునీరు, టాయిలెట్లు, భవనాలకు మరమ్మతులు, మరుగుదొడ్లు, ప్రహరీ నిర్మాణాలు, రంగులు వేయడం, వంట గదుల నిర్మాణం, విద్యార్థులు, ఉపాధ్యాయుల కోసం ఫర్నిచర్, గ్రీన్ బోర్డులుతో పాటు 12 రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 90శాతం మనులు పూర్తికాగా 10శాతం ఎన్ఆర్ఈజీఎస్ పనులు కొన సాగుతున్నాయి.

ప్రారంభానికి సిద్ధం

మండలంలోని చిట్యాల, గంట్లకుంట పాఠశాలలు మొదటి విడతకు ఎంపికై ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. ఎస్ఎంసీ చైర్మన్లు, సర్పంచ్‌లు, సూచనలు చేయడంతో పాటు తరచుగా జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తుండంతో పాఠశాలలకు కొత్త అందం సంతరించుకుంది.


అన్ని సౌకర్యాలు సమకూర్చారు..



విద్యార్థులను ఆకర్షించేలా తరగతి గదులకు రంగులు వేశారు. మన ఊరు–మన బడి కింద పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించారు. పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యార్థులు పాఠశాలకు రావాలనే సంకల్పం ఏర్పడింది.

– కన్నా శ్రీనివాస్, హెచ్ఎం, గంట్లకుంట

కార్పొరేట్‌కు దీటుగా..



ప్రభుత్వ బడులను కార్పొరేట్‌కు దీటుగా సకల సౌకర్యాలు కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మన ఊరు–మన బడి కార్యక్రమం వరం లాంటిది. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాల్లో వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంది. దీంతో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు పెరుగుతాయి.

– వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్

11నుంచి జాతర



గంగారం: మండలంలోని మడగూడెం గ్రామ శివారులోని కృష్ణానగర్‌లో ఈనెల 11, 12, 13వ తేదీల్లో చుంచ వారి ఇలవేల్పుగా కొలుస్తున్న బాల కుమారస్వామి జాతరను విజయవంతం చేయాలని తహసీల్దార్ తోట సూర్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జాతర కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీటీ పద్మావతి, ఎంఆర్ఐ శ్రీనివాస్, సర్వేయర్ శివయ్య, రవి, భిక్షం, తదితరులు పాల్గొన్నారు. జాతరను పురస్కరించుకోని వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వైభవంగా కల్యాణం

మహబూబాబాద్ రూరల్: శ్రీమహాగాయత్రిదేవి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని నర్సంపేట రోడ్డులో గల గాయత్రి దేవాలయంలో బుధవారం శ్రీమహాగాయత్రి దేవి అమ్మవారు, శ్రీవిశ్వకర్మ భగవాన్ స్వామివార్ల కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది.

క్లుప్తంగా

భాషా పండిట్‌ల నిరసన



మరిపెడ రూరల్: పండిట్ జేఏసీ ఆదేశాల మేరకు మరిపెడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సీతారంపురం ఉన్నత పాఠశాలలో 9, 10 తరగతులు బహిష్కరించి, పాఠశాల ఆవరణంలో వ్యాయామ, భాషా పండిట్‌లు నల్ల బ్యాడ్జీలు ధరించి బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న గ్రేడ్–2 భాషా పండిట్‌లను స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు కల్పించలేదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న, నరేష్, సఫియాబేగం, ఉమాదేవి, రాజకుమారి పాల్గొన్నారు.

నంది పురస్కారం అందజేత



మహబూబాబాద్ అర్బన్: హనుమకొండలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమ కవి, గాయకులు, తెలంగాణ ఉద్యమ కారులకు మంగళవారం నంది పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కేంద్రానికి చెందిన ఉద్యమ కళాకారిని, ప్రముఖ గాయకురాలు సట్ల అంజలికి ఉత్తమ నంది పురస్కారం అందజేశారు.

మండల కమిటీ ఎన్నిక


నవీన్‌కుమార్, అధ్యక్షుడు

పెద్దవంగర: మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో వాసవీ క్లబ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మంచినీళ్ల నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మాలే మోహన్‌రావు నియమితులయ్యారు. ఉపాధ్యక్షుడిగా ఇమ్మడి వెంకటేశ్వర్లు, చకినాళ్ల వెంకటేశ్వర్లు, మంచినీళ్ల వెంకన్న, కోశాధికారిగా బ్రహ్మణపల్లి సోమన్న, కార్యదర్శులుగా వెంకన్న, సీహెచ్ దేవేందర్, వెంకటేశ్వర్లు, సోమన్న, జాయింట్ ట్రెజరర్‌గా తాటికొండ సంపత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రైతులకు అవగాహన

కేసముద్రం: మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో వ్యవసాయశాఖ, అభినవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కేవీకే మల్యాల శాస్త్రవేత్త, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్.మాలతి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఓ వెంకన్న, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు యాకుబ్ రెడ్డి, శ్రీధర్‌పవర్, జైపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెంచిన వేతనాలు అమలు చేయాలి

నెహ్రూసెంటర్: గత సంవత్సరం మార్చి 15న అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నాటి నుంచి మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం సంఘ కార్యాలయంలో బుధవారం జరిగింది. సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సమ్మెట రాజమౌళి, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ తోట పుష్ప, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రుజన్య, ధనలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

తిరుగువారం జాతర



గంగారం: తిరుగువారం జాతరను మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని పూనుగొండ్ల గ్రామంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రధాన తలపులు పెనక బుచ్చిరాములు, పురుషోత్తం, వెంకన్న, సురేందర్‌లను పగిడిద్ద రాజు పానుప్పు (పడిగె)ను గిరిజన సాంస్కృతి సంప్రదాయాలు, డోలు వాయిద్యాల నడుమ గుడికి చేర్చారు. పాన్పును తీసుకోస్తుండగా మహిళలు బిందెలతో నీళ్లరబోశారు. ఏక రూప దుస్తువులు ధరించి కాళ్లకు గజ్జెలు కట్టుకోని నృత్యాలు చేస్తూ స్వామివారి పాన్పును గద్దెపై చేర్చారు.

మండల కేంద్రానికి చేరిన రేవంత్ పాదయాత్ర

చిన్నగూడూరు: తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాథ్ సే హాథ్ జోడో పాదయాత్ర బుధవారం మండల కేంద్రానికి చేరుకుంది కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో భారీ పూలమాలలతో ఘన స్వాగతం పలికారు.

జోడో యాత్రను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న రాంచంద్రునాయక్

మరిపెడ రూరల్: నేడు డోర్నకల్ నియోజకవర్గంలో తలపెట్టిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాథ్ సే హాథ్ జోడో యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, పీసీసీ సభ్యులు డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ కాంగ్రెస్ కార్యకర్తలను కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు గురువారం ఉదయం డోర్నకల్ నియోజక వర్గం నర్సింహులపేట మండలం పెద్దనాగారం స్టేజీ వద్ద ఉదయం ప్రారంభమైన యాత్ర గోపతండా, ఎల్లంపేట స్టేజీ, ఆర్లగడ్డ స్టేజీల మీదుగా సాయంత్రానికి మరిపెడ పట్టణానికి చేరుకోనున్నట్లు తెలిపారు. సమావేశంలో మరిపెడ, కురవి మండలాల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, అంబటి వీరభద్రం, కమలాకర్, ఐలమల్లు, రవినాయక్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలానికి పాదయాత్ర

దంతాలపల్లి: నేడు నర్సింహులపేట, దంతాలపల్లి మండలాలకు చేరుకునే రేవంత్‌రెడ్డి పాదయాత్రకు మండలం నుంచి 5వేల మందితో వెళ్లేందుకు సన్నద్ధమైనట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టు నాయక్ బుధవారం తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు యాకయ్య, సతీష్ పాల్గొన్నారు.

హద్దురాళ్ల తొలగింపు

బయ్యారం: నిబంధనలకు విరుద్ధంగా బయ్యారం, జగ్గుతండా పంచాయతీల పరిధిలో అక్రమంగా ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ వెంచర్లలో పాతిన రాళ్లను బుధవారం రెవెన్యూ, పంచాయతీ అధికారులు డోజర్ ద్వారా తొలగించారు. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నారని ఇటీవల పలు గిరిజన సంఘాలతోపాటు రాజకీయ పార్టీల నాయకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. జిల్లా అధికారులు ఆదేశానుసారం ఆర్ఐ నారాయణ, సర్వేయర్ వినయ్, ఎంపీఓ వెంకటరమణ, కార్యదర్శి శ్రీధర్ హద్దులను తొలగించారు. లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన ప్లాట్లలోని రాళ్లను అధికారులు తొలగించడంతో కొనుగోలుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

12నుంచి పాదయాత్ర

గార్ల: గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూ అనుబంధ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ్ల అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. ఈమేరకు పాదయాత్ర వాల్‌పోస్టర్లను ఆయన బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 12 నుంచి పాలకుర్తిలో ప్రారంభమై జిల్లాలో 17 రోజులపాటు కొనసాగే పాదయాత్రలో పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాజు, ప్రేమ్‌కుమార్, ప్రేమ్‌చంద్, శ్రీను, నరేష్, సచిన్, రాణా పాల్గొన్నారు.

సుకన్య సమృద్ధి యోజనపై అవగాహన


నర్సింహస్వామిని సన్మానిస్తున్న సిబ్బంది

మహబూబాబాద్/మరిపెడ రూరల్: తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ వరంగల్ డివిజన్ శాఖ పర్యవేక్షకులు నర్సింహస్వామి కోరారు. జిల్లా కేంద్రం, మరిపెడ రూరల్‌లో పథకం అమలుపై అధికారులతో సమావేశం నిర్వహించి అమలు తీరుపై చర్చించారు. ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా తపాలా శాఖ నిర్వహిస్తున్న ప్రోగ్రాంలో భాగంగా సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ ఓపెనింగ్ ప్రత్యేక కార్యక్రమం కొనసాగుతుందన్నారు. 9, 10వ తేదీన దేశవ్యాప్తంగా 7.5లక్షల సుకన్య సమృద్ధి అకౌంట్స్ ఓపెన్ చేయాలని తపాలా శాఖ డైరెక్టరేట్ న్యూఢిల్లీ నుంచి ఆదేశాలు జారీ చేశారన్నారు. తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో శాఖ సూపరింటెండెంట్ సైదానాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైవర్‌తో దురుసుగా ప్రవర్తించిన విద్యార్థి

కురవి: మండలంలోని నేరడ గ్రామంలోని మోడల్ స్కూల్ కాలేజీకి చెందిన ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దురుసుగా ప్రవర్తించిన సంఘటన బుధవారం నేరడలో జరిగింది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ డిపో నుంచి నేరడ మోడల్ స్కూల్, కాలేజీకి ఆర్టీసీ బస్సు సర్వీస్ నడుస్తోంది. యథావిధిగా మోడల్ స్కూల్‌కు సాయంత్రం బస్సు రాగా విద్యార్థులందరు ఎక్కారు. విద్యార్థుల పాస్‌లను చెక్ చేస్తున్న డ్రైవర్ నాగరాజు కొందరి వద్ద ఉన్న పాస్‌లకు గడువు ముగిసింది. దీంతో విద్యార్థులపై డ్రైవర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. దీంతో ఓ విద్యార్థి డ్రైవర్‌పై దురుసుగా ప్రవర్తించడంతో ఆగ్రహంతో డ్రైవర్ నాగరాజు బస్సును కురవి పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చాడు. విద్యార్థి గురించి ఎస్సై బి.రామునాయక్‌కు వివరించాడు. దీంతో గంటపాటు బస్సులోని పిల్లలందరు పోలీస్‌స్టేషన్ బయట వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఎస్సై బి.రామునాయక్ విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చి డ్రైవర్‌కు విద్యార్థితో క్షమాపణలు చెప్పించడంతో కథసుఖాంతం అయింది. దీంతో బస్సు వెళ్లిపోగా మిగిలిన విద్యార్థులు ఇంటికి చేరుకున్నారు.

కొనసాగుతున్న 'కంటి వెలుగు' శిబిరాలు


డోర్నకల్: సిబ్బందితో మాట్లాడుతున్న ఉమాగౌరి

డోర్నకల్: కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఉమాగౌరి కోరారు. మండలంలోని పెరుమాళ్లసంకీస గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఉమాగౌరి బుధవారం పరిశీలించారు. శిబిరం విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ.. నిర్వహణ వివరాల గురించి చర్చించారు. ప్రజలు కంటి వెలుగు శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు.

పెద్దవంగర: ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుంటే దృష్టిలోపం ఉన్నవారికి వైద్యులు కంటి అద్దాలు అందజేస్తారని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు. బుధవారం మండలంలోని బొమ్మకల్లు గ్రామంలోని జీపీ కార్యాలయంలో కంటివెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ జ్యోతిర్మయి, సర్పంచ్ కేతిరెడ్డి దీపికతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎరసాని లక్ష్మీ, దాసరి సుగుణమ్మలకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎంపీపీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు, జాటోతు నెహ్రూ నాయక్, కేతిరెడ్డి సోమనర్సింహారెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఖుర్షీద్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, ఎంఈఓ రాము, ఎంపీటీసీ బానోతు రవీందర్ నాయక్ పాల్గొన్నారు,

మరిపెడ రూరల్: కంటివెలుగును ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గుర్రప్పతండా సర్పంచ్ బానోతు రమేష్ అన్నారు. మరిపెడ మండలం గుర్రప్పతండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు రవి, వాణి, సూపర్‌వైజర్లు కృష్ణ, పద్మ, తులసి, డీఈఓ షబానా, కార్యదర్శి కృష్ణ, ఆశాలు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారులు, సిబ్బందికి సన్మానం


సిబ్బందిని సన్మానిస్తున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలో బొడ్రాయి పునఃప్రతిష్టాపన సందర్భంగా విశిష్ట సేవలు అందించిన మున్సిపల్ అధికారులు, సిబ్బందిని బుధవారం బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, కమిషనర్ ప్రసన్నరాణి, డీఈ ఉపేందర్, టీపీఓ నవీన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ క్రాంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ కౌశిక్, రాజు, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, మార్నేని వెంకన్న, మాలె నాగేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు, పెన్నుల అందజేత


పంపిణీ చేసిన పరీక్ష ప్యాడ్లతో విద్యార్థులు

పెద్దవంగర: దాతల సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ రామునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని బొమ్మకల్లు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు రామచంద్రు తండాకు చెందిన దాత జాటోతు శ్రీనివాస్ నాయక్ తన సొంత ఖర్చులతో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ. 3,016 నగదు ప్రోత్సహకాలు అందజేస్తానని దాత శ్రీనివాస్ నాయక్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎండీ రహమాన్, ఉపాధ్యాయులు భాస్కర్, కృష్ణ, అమర్, సీఆర్పీ రంగయ్య, తదితరులు పాల్గొన్నారు .

పాదయాత్రకు తరలిన నాయకులు


నెల్లికుదురు: యాత్రకు వెళ్తున్న నాయకులు

నెల్లికుదురు: జిల్లా కేంద్రంలో నిర్వహించే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాథ్ సే హాథ్ జోడో యాత్రకు బుధవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండలంలోని వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలివెళ్లారు. మండల అధ్యక్షుడు బైరు అశోక్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, నాయకులు వెంకటేశ్వర్లు, మౌనేందర్, బాలాజీ నాయక్, తదితరులు ఉన్నారు.

గూడూరు: హాథ్ సే హాథ్ సభకు బుధవారం గూడూరు మండలం నుంచి భారీగా తరలివెళ్లారు. నాయకులు రమేష్‌నాయక్, స్వామి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, మధుగౌడ్, నరేష్‌రెడ్డి, శివ, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర: రాష్ట్రానికి సీఎం కేసీఆర్ చేసిందేమి లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల నుంచి టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేపట్టిన హాథ్ సే హాథ్ యాత్రకు మండల కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. సర్పంచ్ జగ్గానాయక్, నాయకులు పూర్ణచందర్, శ్రీనివాస్, సీతారామ్ నాయక్, సైదులు, హరికృష్ణ, వేణు, సత్యం, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బైక్‌లు ఢీ.. ఒకరి తీవ్రగాయాలు

గార్ల: ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీకొన్న ఘటన బుధవారం సీతంపేట గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. వివరాలిలావున్నాయి. బయ్యారం మండలం సింగారం గ్రామానికి చెందిన అన్వర్ గార్ల నుంచి బైక్‌పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అన్వర్ తలకు తీవ్రగాయమైంది. 108 సహాయంతో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

డోర్నకల్: బొలేరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని బుధవారం డోర్నకల్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం స్థానిక జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా బొలేరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 25క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఖమ్మంకు చెందిన షేక్ నన్నే మియా, పుల్లయ్య, తిరుమలాయపాలెం మండలం బీరోలుకు చెందిన నేరెడ శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకున్నామని, కురవి మండల రాజోలుకు చెందిన వి.రమేష్, వి.శ్రీను పరారీలో ఉన్నాడని తెలిపారు.

చికిత్స పొందుతున్న రైతు మృతి

కురవి: చికిత్స పొందుతూ రైతు కాట్యాల రామకృష్ణ(37) మృతి చెందిన సంఘటన కురవి మండల కేంద్రంలో బుధవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. కురవికి చెందిన కాట్యాల రామకృష్ణ అనే రైతు వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. జీవితంపై విరక్తి చెంది మనస్థాపానికి గురై 3వ తేదీన గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ బుధవారం మృతి చెందాడు. భార్య భవాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.రామునాయక్ తెలిపారు. మృతుడికి కుమారులు విష్ణు, అఖిల్ ఉన్నారు.

యాత్రలో చోరీ

కేసముద్రం: మండలంలోని పెనుగొండ గ్రామం నుంచి బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో, పలువురు కాంగ్రెస్ నాయకుల జేబులో నుంచి గుర్తుతెలియని వ్యక్తులు డబ్బులను అపహరించారు. యాత్ర సాగుతున్న దశలో గుంపులుగుంపులుగా జనం ఎగబడుతుండగా, ఇదే అదునుగా భావించిన కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఓ ఇద్దరి నాయకుల జేబులో నుంచి రూ.30వేల చొప్పున, ఇద్దరి వద్ద రూ.20వేలు, మరో ముగ్గురి జేబులో నుంచి రూ.10వేలను మాయం చేసినట్లు సమాచారం.

వాటర్‌ప్లాంట్‌కు మరమ్మతులు

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ కొద్దిరోజుల క్రితం పనిచేయక పోవడంతో గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్ రూ.20వేలను వెచ్చించి, ప్లాంట్‌కు మరమ్మతులు చేయించాడు. ప్రిన్సిపాల్ విజయలలిత, అధ్యాపక బృందం కృతజ్ఞతలు తెలిపారు.

రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం..

కొత్తగూడ: ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడారు. ప్రగతి భవన్‌ను నక్సలైట్లు కూల్చినా పర్వాలేదని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు. సమావేశంలో స్వామి, సురేష్, సాంబయ్య పాల్గొన్నారు.

కేసీఆర్ కిట్ అందజేత

డోర్నకల్: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవించిన బాలింతకు బుధవారం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వేణుమాదవ్ కేసీర్ కిట్‌ను అందజేశారు. కార్యక్రమంలో వైద్యురాలు ప్రియాంక, సీహెచ్ఓ వీరబాబు, స్టాఫ్ నర్సు సంధ్యారాణి పాల్గొన్నారు.

రామచంద్రయ్య మృతి తీరని లోటు

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లిలో సీపీఎం సీనియర్ సభ్యుడు రామచంద్రయ్య మృతిచెందగా బుధవారం నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పార్టీ శాఖ కార్యదర్శి లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, ప్రభాకర్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

పెండింగ్ చెక్కులను అందించాలి

కురవి: పెండింగ్‌లో ఉన్న కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకుడు మాలోత్ కిషన్‌నాయక్ అన్నారు. బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు నెలలు గడస్తున్నా నేటికి చెక్కులు రాకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో నాయకులు బానోత్ కిషన్‌నాయక్, డీఎస్ గణేష్, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల అందజేత

గంగారం: నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ ఏజెన్సీ ఆధ్వర్యంలో గిరిజన ఆశ్రమోన్నత బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణను అందించారు. ఈమేరకు బుధవారం సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో డీడీఐ రోజరాణి, ఇన్‌స్పెక్టర్ చిత్ర, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

అవార్డుకు ఎంపిక

మహబూబాబాద్ అర్బన్: ఇండియన్ ఆర్ట్ ఫ్యాక్టరీ నిర్వహించిన ఆరో జాతీయ స్థాయి నిర్వహించిన ఆన్‌లైన్ ఆర్ట్ పోటీల్లో సీనియర్ విభాగంలో బయ్యారం మండలం గౌరారం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు బసబోయిన కృష్ణమూర్తి గోల్డెన్ బ్రష్ అవార్డుకు ఎంపికయ్యాడు.

జయప్రదం చేయండి

దంతాలపల్లి: హమాలీ వేతన సమగ్ర చట్టం ఈనెల 9న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారత కార్మిక సంఘాల సమైఖ్య(ఐఎఫ్‌టీయూ) జిల్లా నాయకుడు చింత నవీన్ అన్నారు. బుధవారం చలో హైదరాబాద్ కరపత్రం విడుదల చేశారు. మల్లేష్, యాకయ్య, బాలు, వెంకన్న పాల్గొన్నారు.

అల్పాహారం అందజేత

దంతాలపల్లి: పదో తరగతి వార్షిక పరీక్షల్లో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.10వేల నగదు బహుమతి అందిస్తామని ఎంపీపీ ఓలాద్రి ఉమా, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మల్లారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు రూ.10వేల విలువ చేసే అల్పాహారం అందించారు.

వీఆర్ఏ మృతికి సంతాపం

డోర్నకల్: కామారెడ్డి జిల్లాలో ఆత్మహత్య చేసుకున్న వీఆర్ఏ మృతికి బుధవారం వీఆర్ఏలు సంతాపం తెలిపారు. కార్యక్రమంలో వీఆర్ఏల మండల జేఏసీ నాయకులు బాలకృష్ణ, సాయిరాం, చంద్రశేఖర్, డేనియల్, తదితరులు పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం



కొత్తగూడ: మండలకేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం పాపయ్య మాట్లాడుతూ.. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దేందుకు ఉపాధ్యాయుడు ప్రతి రోజు విద్యార్థిగా నేర్చుకుంటాడని అన్నారు.

నెల్లికుదురు: మండలంలోని సంధ్య తండా శివారు ధర్మతండా ఎంపీపీఎస్ పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థుకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జివెంకన్న, హెచ్ఎం సురేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.